
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో ...


**16వ విడత**

# బలహీనవర్గాల జన్మభూమి

## 2 - 11 జనవరి 2002 వరకు

అనంత కాలం నుంచి అణచివేతలకు గురైన బలహీన వర్గాలకు కొండంత అండగా నిలిచి సమాజంలో వారికి సముచిత స్థానాన్ని కల్పించడానికై రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోంది. అనేక ఆర్థిక, సాంఘికపరమైన చర్యలతో బలహీన వర్గాలను సాంఘికంగా ముందుకు నడిపించేందుకు కృషి చేస్తోంది. ముందడుగు, చైతన్యం, ఆదరణ, రోష్ని వంటి అనేక అసమాన పథకాలతో బలహీన వర్గాలకు అండదండగా నిలుస్తోంది. వారిని చైతన్యపథంలో నడిపించేందుకు, సంఘంలో వారి ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు 16వ విడత జన్మభూమి కార్యక్రమాలు అంకితభావంతో చేపట్టటం జరిగింది.





### బలహీనవర్గాల అభివృద్ధి - సమసమాజానికి నాంది.

### ప్రాధాన్యతాంశాలు

● అంటరానితనం, అత్యాచారాలు నిర్మూలనకు కృషి. ● బలహీనవర్గాలకు సంక్షేమ పథకాల ఏర్పాటు, వస్త్ర పనిముట్లు, ఫించన్లు పంపిణీ. ● స్వయం సహాయ సంఘాల భాగస్వామ్యం. ● వికలాంగులకు ప్రత్యేక వైద్యపరీక్షలు, సహాయ పరికరాలు పంపిణీ. ● వైద్య ఆరోగ్య శిబిరాల నిర్వహణ. ● పశు వైద్య శిబిరాల నిర్వహణ. ● జనన మరణాల రిజిస్ట్రేషన్. ● ఆంథ్రాక్స్‌పై అవగాహన. ● గ్రామసభలు నిర్వహణ, సమస్యల పరిష్కారం, మానవహారం.

## బలహీన వర్గాలవారికి ప్రత్యేక కార్యక్రమాలు

**ముందడుగు (షెడ్యూల్డు కులాల సంక్షేమం)**

- రూ. 133 కోట్లతో 2.17 లక్షల మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు
- రూ. 20 కోట్లతో ఇళ్ల స్థలాలు
- రూ. 39 కోట్లతో ఉపాధి కల్పన
- రూ. 26 కోట్లతో భూములు కొనుగోలు మరియు పంపిణీ
- రూ. 45 కోట్లతో పారిశుధ్య పనివారికి పునరావాసం.

**ఆదరణ (వెనుకబడిన తరగతుల సంక్షేమం)**

- వృత్తిపనివారికి ఆధునిక చేతి పనిముట్లు పంపిణీ
- విద్యుత్‌తో పనిచేయు పనిముట్లు ఏర్పాటు
- అధిక ఉత్పాదకత, అధిక ఆదాయం ద్వార జీవన స్థితిగతులు మెరుగుపర్చడం.
- 2001-02 సం.లో రూ.25 కోట్ల సబ్సిడీలు బి.సి. కార్పొరేషన్ ద్వారా పథకం అమలు.

**చైతన్యం (షెడ్యూల్డు తెగల సంక్షేమం)**

- 73 వేల ఇళ్ల నిర్మాణం.
- 25,484 ఇళ్ల పట్టాల పంపిణీ.
- 12,561 మరుగుదొడ్ల నిర్మాణం.
- 5 వేల డ్వాక్రా గ్రూపులకు ప్రోత్సాహం.
- 2,208 ప్రాంతాలకు రక్షిత మంచినీరు.
- 8,500 సామాజిక వైద్య కార్యకర్తల నియామకం.

**రోష్ని (అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం)**

- రూ. 30 కోట్లతో 335 షాదీఖానాలు.
- రూ. 10 కోట్లతో హైదరాబాద్‌లో హజ్‌హౌస్.
- 25 ఉర్దూ లైబ్రరీలు.
- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ.
- హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీ.
- 12 జిల్లాల్లో ఉర్దూను 2వ అధికారిక భాషగా గుర్తించడమైనది.

## బలహీనవర్గాలకు వెలుగుబాట

## జన్మభూమితో బ్రతుకు పంట









## నెల్లూరు ముచ్చట్లు

[illegible]

### స్పిన్నింగ్ మిల్లును ప్లాట్లు చేశారు

నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని స్పిన్నింగ్ మిల్లు స్థలాన్ని కారు చౌకగా దక్కించుకొన్న వ్యక్తులు, ఈ స్థలాన్ని ఇళ్ల ప్లాట్లుచేసి అమ్మి వేయాలన్న పథకానికి రంగం సిద్ధం చేసుకొన్నారు. జాతీయ రహదారి ప్రక్కనే 27ఎకరాల విస్తీర్ణంలో వున్న స్పిన్నింగ్ మిల్లు మూత పడ్డాక చిత్తూరు జిల్లా సారా కాంట్రాక్టర్ సి.ఎం.రమేష్, నెల్లూరులో ప్రముఖ సారా కాంట్రాక్టర్ ప్రసాదరావు 13కోట్లకు వేలం పాటలో కొన్నారు. పారిశ్రామికవాడలోని ఈ స్థలాన్ని పారిశ్రామిక ప్రయోజనాలకే విక్రయించాలన్న నిబంధనను తీసిగట్టున పెట్టి 20ఎకరాల్లో ఇళ్లప్లాట్లు, మిగతా స్థలాన్ని వ్యాపార ప్రాంగణంగా మలిచేందుకు పథకం సిద్ధం చేశారు. దీని వ్యవహారమై తయారుచేసిన ప్లానును ఆమోదించమని మునిసిపాలిటీకి సమర్పించారు. కొంత మంది కౌన్సిలర్లు ఇటీవల జరిగిన సమావేశంలో దీని విషయమై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో సారా కాంట్రాక్టర్లు మునిసిపాలిటీలో నోరున్న కౌన్సిలర్లందరికీ ముడుపులు మూటలిచ్చి ప్లానును ఆమోదింప చేసుకోవాలనే ప్రయత్నాలు మొదలెట్టారు. ఈ వ్యవహారాన్ని సుఖాంతం చేయను కాంట్రాక్టర్ అయిన తెలుగుదేశం కౌన్సిలర్ కొత్త కారులో, కౌన్సిలర్ల ఇళ్లకు తెగ తిరుగుతున్నాడట. ఈ వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించాల్సి వుంది.


ఆక్వా రైతులకు!

డి.యస్. హేచరీ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు.....

డి.యస్. హేచరీనందు జనవరి 9వ తేదీ నుండి కేరళ వారి టెక్నాలజీతో తయారుచేయబడిన క్వాలిటీ స్కాంపీ సీడ్ ప్యాకింగ్‌కు సిద్ధముగా వుండును.

బుకింగ్ జరుగుచున్నది

సంప్రదించండి

డి.యస్. హేచరీస్

చిన్నచెరుకూరురోడ్డు, నెల్లూరు

ఫోన్: (హేచరీ) 396207, (R) 325510, 337149

Office: వంశీ నర్సింగ్ హోమ్, విజయమహల్ గేటు దగ్గర, నెల్లూరు.

ఫోన్: 328415, సెల్: 98491-62801


### కస్తూరిదేవి పరిరక్షణ వేదిక ధర్నా

కస్తూరిదేవి విద్యాలయానికి చెందిన అక్రమలీజులు, సబ్‌లీజులు వెంటనే రద్దు చెయ్యాలని కోరుతూ ఈ నెల 9తేది గాంధీబొమ్మ వద్ద ధర్నా చేయాలని కస్తూరిదేవి పరిరక్షణ వేదిక నిర్ణయించింది. గురువారం రామచంద్రారెడ్డి హాస్పిటల్‌లో జరిగిన వేదిక సర్వసభ్య సమావేశానికి గంతవరపు సేతురామిరెడ్డి అధ్యక్షత వహించారు. కస్తూరిదేవి ప్రాంగణంలో స్థలాన్ని లీజుకు పొందిన మేనకూరు గోపాలకృష్ణారెడ్డి కుటుంబీకులు 45లక్షలకు దానిని సబ్‌లీజుకు ఇవ్వడం అన్యాయమని తీర్మానించారు. ఈ స్థలంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపాన్ని నిలిపివేయించాలని, ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వేదిక కన్వీనర్ దేవరాజు, కోకన్వీనర్లు ఆమంచర్ల శంకర నారాయణ, కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, ఆచార్య ఆదిత్య, అరిగెల నాగేంద్రసాయి, తిక్కవరపు సుకుమార్‌రెడ్డి, డాక్టర్లు అజయ్ కుమార్, రమణయ్య, చెంచురెడ్డి, జక్కా శేషమ్మ పాల్గొన్నారు.

ఇది ఇలా వుండగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల ప్రకారం కస్తూరిదేవి విద్యా సంస్థల నిర్వహణ విషయంలో తామెందుకు జోక్యం చేసుకోకూడదో తెలియజేయాలని ఆ శాఖ కమీషనర్, విద్యా సంస్థల యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యుజె) జిల్లా సర్వసభ్య సమావేశం 30తేది ఐఎంఎ హాలులో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా సి.హెచ్. నరసింహులు (ఆంధ్రప్రభ), కార్యదర్శిగా ఇఫ్తకర్ అహ్మద్ (వార్త), కోశాధికారిగా అల్లూరు రహీం (జమీన్‌రైతు), ఉపాధ్యక్షులుగా జి.చక్రపాణి (ఆంధ్రభూమి), కె.దయాశంకర్ (విశాలాంధ్ర), డి.వి.సుబ్బారెడ్డి (లాయర్), సహకార్యదర్శులుగా టి. రామ్మోహన్ (ప్రెస్), డి.రమణయ్య (ఆంధ్రప్రభ)లను ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా షేక్ గయాజ్, పాముల రమణయ్య, కె.బాబు, సాయిభగవాన్, సాయిరాజు, బాబు మోహన్‌దాస్, జి.ఉమాకాంతరావు, బి.సుబ్రహ్మణ్యం, శివప్రసాద్‌లను ఎంపిక చేశారు. ఎన్నికలను జర్నలిస్టులు కె.రామ్మోహన్ రావు , కె.సుధాకర్, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆంజనేయులు పర్యవేక్షించారు.

### కిడ్నీ వ్యాధుల డయాగ్నొస్టిక్ క్యాంపులు

మూత్ర పిండాల వ్యాధులను తొలిదశలోనే గుర్తించడానికి వుపయోగపడే మైక్రో ఆల్బుమిన్, యూరిన్ క్రియాటినన్ పరీక్షలను ఈవారంలో తక్కువ ధరకే నెల్లూరులోని విజయా

తరువాయి 7వ పేజీలో

### అసమ్మతి 2 పేజీ తరువాయి

పలకరించడాను తప్ప మంతనాలు జరపలేదని అమాయకత్వపు ముఖం పెట్టి, వివరణ ఇస్తున్నాడాయన. ఎమ్మెల్యేలను కలుపుకొని వెళ్లడానికి తాపత్రయపడే తాను వారిని ఎట్లా దెప్పగొడుతానన్నది ఆయన ప్రశ్న. అయితే ఈ వివరణలు ప్రసన్న తిరస్కరిస్తున్నారు. మంత్రి మీద విరుచుక పడడానికి దొరికిన అవకాశాన్ని ఆయనెందుకు వదులుకుంటారు? ఈ సమస్యను ముఖ్యమంత్రి వరకు తీసుకవెళ్లతానని బెదిరిస్తున్నాడిప్పుడు. ముఖ్యమంత్రి వద్ద నాకేమి ఇబ్బంది లేదు, బుచ్చిలో నేను వెళ్లింది ఎఫ్వా ఇంటికి, సంగంలో నాకు స్వాగతం చెప్పింది మాజీ ఎమ్మెల్యే శేష్మా, వీరిద్దరూ తెలుగుదేశం వాడులే అయినప్పుడు నేను చేసిన తప్పు ఏమి వుంది అని వాదిస్తున్నాడు మంత్రి. చూద్దాం మంత్రి ఈ పంచాయితీని ఎట్లా నిర్వహిస్తాడో.

ఈ ఎమ్మెల్యేలు ఎంత కాలం గడిచినా అలక పాన్పు దిగకుండా బిగదీసుకొని కూర్చోవడం పార్టీకి క్షేమం కాదు కాబట్టి, ఎక్కడో ఒక దగ్గర వారు తాను సమాధాన పడక తప్పదని చంద్ర మోహన్ రెడ్డి భావన. కానీ ఆ ఎక్కడో ఒక దగ్గర అనే స్థలం ఎక్కడో మంత్రికి అర్థం కావడం లేదు. జిల్లాలో పార్టీ నేతలు సమాంతర రేఖల వలె ప్రయాణిస్తుంటే కార్యకర్తలు లేనిపోని అవస్థకు గురౌతున్నారు. వీరితో మాట్లాడితే వారికి కష్టం, వారి వంక చూస్తే వీరికి కోపం. ఎంతకాలం దాగుడుమూతలు ఆడగలరు కార్యకర్తలు. *

# శ్రద్ధాంజలి

పంచాయితీ సర్పంచ్‌గా 40 ఏళ్లపాటు వివాదరహితంగా ప్రజాసేవ చేసి అందరి చేత మంచివాడు అనిపించుకొని, మంచికి మారుపేరుగా నిలిచి, పదిమందికి సహాయపడాలని అనునిత్యం తపనపడిన

మా యింటి దైవం

## శ్రీ మూలంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి గారు

21.12.2001 తేది పరమపదించారు.

వారి ఆత్మకు చిరశాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.



కీ.శే. మూలంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

జననం: 6.2.1929 మరణం: 21.12.2001

**పెద్దకర్మ : 10.1.2002 తేది గురువారం**

తోటపల్లిగూడూరు మండలం, వెంకన్నపాలెం గ్రామంలో మా స్వగృహము నందు జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

భార్య : మూలంరెడ్డి బాలసరస్వతమ్మ

| కుమారులు ... కోడళ్లు | కుమార్తె ... అల్లుడు |
|---|---|
| మూలంరెడ్డి వేణుగోపాలరెడ్డి ... మోహనమ్మ | కొండా విద్యుల్లత ... శ్రీనివాసులు రెడ్డి |
| మూలంరెడ్డి రామలింగారెడ్డి ... వెంకటశేషమ్మ | మరియు |
| మూలంరెడ్డి సుబ్బరామిరెడ్డి ... నిర్మలమ్మ | మనుమలు, మనుమరాండ్రు |

Registered : RN 1156 / 57
No. Plg. / RNP / 52 / 8 / 2000



## వికేంద్రీకరణ

8వ పేజీ కొరవ

జిల్లానే ఫస్ట్. గత మూడు విడతలుగా వెనుకబడివుందని, మళ్లీ జిల్లాను ముందుకు తీసుక వెళ్లను అందరూ సహకరించాలన్నారు. రొయ్యలగుంటలకు సంబంధించిన విద్యుత్ మోటర్ల విషయమై ప్రజల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. దేశంలో మహారాష్ట్ర తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే 21లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు వున్నాయి. ఒక యూనిట్ కరెంటు ఉత్పాదనకు 3.70పైసలు ఖర్చు అవుతుండగా కేవలం యూనిట్‌కు రైతుల నుంచి 1.20 పైసలు మాత్రమే వసూలు చేస్తూ, సబ్సిడీ రూపంలో 2.25 పైసల నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇతర జిల్లాలతో పోల్చుకొంటే నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 18గంటల పాటు కరెంటు వినియోగించే పరిస్థితి వుందని, ఈ నేపథ్యంలో బుక్ అయిన దొంగ కేసులలో అపరాధ రుసుంను 20వేల నుంచి వెయ్యి రూపాయలకు తగ్గించామన్నారు. సభలో జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, ఎమ్మెల్యే వుక్కాల రాజేశ్వరమ్మ, కలెక్టర్ అనంతరాము తదితరులు పాల్గొన్నారు.

## కనుపించుటలేదు



పై ఫోటోలోని

**తాళ్లూరి శ్రీనివాసరావు**

వయస్సు 30 సం.లు 3.12.2001 తేది నుండి కనిపించుట లేదు. 5.8 అడుగుల ఎత్తు, తెల్లగా, లావుగా వుంటాడు, తిరుపతి, చిత్తూరు ప్రాంతాలలో వుండవచ్చు.

నీకోసం మీ తండ్రి, యింట్లో అందరూ బెంగపెట్టుకొని వున్నారు. ఎక్కడున్నా వెంటనే తిరిగి ఇంటికి రావలసింది. ఆచూకి తెలిసినవారు మాకు తెలియపరచిన తగు బహుమతి యివ్వగలము.

**తాళ్ళూరి వెంకటేశ్వర్లు**
24/699, క్రాంతినగర్ రోడ్డు,
దర్గామిట్ట, నెల్లూరు. 3.
ఫోన్ : 318085 లేక 334731

## జన్మభూమి

8వ పేజీ కొరవ

చేసిన త్రాగునీటి కుళాయిల వద్ద కూడా చాలా అపరిశుభ్రంగా ఉంటుంది. దీంతో అక్కడికి వెళ్లి నీరు త్రాగేవారే కరువయ్యారు. ఈ నీటిని ఎక్కువగా హోటళ్ల వారు తీసుకెళ్లి తిరిగి ప్రజలకే సరఫరా చేస్తుండడంతో అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువయ్యింది. పంచాయతీ సర్పంచ్ శ్రద్ధ తీసుకొని బస్టాండును శుభ్రం చేయిస్తే మంచి పేరు వస్తుంది. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఏడోక రోజు, ఏడోక గ్రామం నుండి రాకపోకలు సాగించే ఉదయగిరి ముఖద్వారం అసభ్యంగా, అపరిశుభ్రంగా దర్శనమిస్తే సర్పంచ్‌కే చెడ్డపేరు, దాన్ని రూపుమాపి అందరి చేత శభాష్ అనిపించుకునేటట్లు చర్యలు తీసుకోవాల్సి వుంది.

## ఊసులు

8వ పేజీ కొరవ

కొన్నారు. కాని ఉపాధ్యక్షుడిగా యాదవ వర్గానికి చెందిన లక్ష్మీనరసయ్య పేరును ప్రతిపాదించమనగా శాసనసభ్యుడు అడ్డు చెప్పకుండా సిఎం ముందు ఆ పేరు ప్రతిపాదించడంతో కథ సుఖాంతమైంది.

## బుచ్చి

8వ పేజీ కొరవ

ల కోసం పోరాడేవాళ్లు బాధ్యతల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఒకరిపై ఒకరు తప్పుడు ఫిర్యాదులు ఇవ్వకుండా ప్రశాంతమైన జీవనాన్ని గడిపేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. పోలీసు వృత్తి మిగిలిన వృత్తుల కంటే భిన్నమైనదని, సంఘర్షణతో కూడుకున్నదని వివరించారు.

## పొదలకూరుమండలానికి జెజియస్‌వై నిధులు

పొదలకూరు మండలానికి జెజియస్‌వై పథకం క్రింది 17లక్షల 46వేల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఎమ్డీఓ డి.వెంకటరావు తెలిపారు. ఈ పథకం క్రింద 175 టన్నుల బియ్యం కూడా విడుదలయ్యాయన్నారు. ఈ నిధులను మండలంలోని అన్ని పంచాయతీలకు కేటాయించినట్లు, ఈ నిధులతో ప్యాచ్ వర్క్‌లు, మరమ్మత్తులు చేయకూడదని కొత్తగా పనులు చేపట్టాలని సూచించారు.




చెన్నై, నెల్లూరులలో వెరైటీ దొంగతనాలు చేసిన యువ దొంగల బృందం ఘనత వివరిస్తున్న ఎస్పీ రవికుమార్ మూర్తి, టౌన్ డిఎస్పీ రాజగోపాల్.

## సంక్షోభంలో వెంకటగిరి పంచాయతీ

వెంకటగిరి గ్రామ పంచాయతీ ఆర్థిక సంక్షోభంలో చిక్కుక పోవడం వల్ల పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వలేదు. దీన్ని నిరసిస్తూ సిబ్బంది వారం రోజుల పాటు ధర్నా చేశారు. దీనికి పాలక వర్గం బదులు చెప్పక పోవడంతో పారిశుద్ధ్య సిబ్బంది సోమవారం నిరసన ప్రదర్శనలు చేశారు. వీరికి మద్దతుగా వెంకటగిరిలో ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు వీధుల్లో ఊరేగింపుగా తిరిగి నినాదాలు చేశారు. కాశీపేట కూడలిలో రాస్తారోకో జరిపారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా జరిపి మెమోరాండం సమర్పించారు. వెంకటగిరి పంచాయతీ సర్పంచ్ ఎం.వి.ఎన్. గిరిజా కుమారి పంచాయతీలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, పారిశుద్ధ్య కార్మికుల సమ్మె పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నెల్లూరులో ఆదివారం కేంద్రమంత్రి ఎం.వెంకయ్యనాయుడును, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాలను సమర్పించారు. వారు తమ వంతు సహకారం అందిస్తామని హామి ఇచ్చారని సర్పంచ్ తెలిపారు. పంచాయతీ ఆర్థిక సమస్యలు, సిబ్బంది జీతాల సమస్యలు గూర్చి వెంటనే తెలియజేయమని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది.

## ఉత్తర క్రియలు



జననం
16.10.1954

మరణం
25.12.2001

## పెనుబల్లి జనార్ధనరెడ్డి

(జనా)

25.12.2001 తేది స్వర్గస్తులైనారు.
వారి ఆత్మకు చిరశాంతిని చేకూర్చమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

10.1.2002 తేది గురువారం
నెల్లూరు రూరల్ మండలం,
మాదరాజు గూడూరు గ్రామంలోని
మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

తల్లి : పెనుబల్లి రత్నమ్మ

| | | | |
|---|---|---|---|
| భార్య: | నళిని | సోదరులు: | పెనుబల్లి రమణారెడ్డి, కోదండరామిరెడ్డి, |
| కుమార్తె: | వాసవి | | చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పిచ్చిరెడ్డి |
| కుమారుడు: | చాణుక్యరెడ్డి | సోదరి ... బావ: | శ్రీలక్ష్మి ... మోహన్ రెడ్డి |

మరియు కుటుంబ సభ్యులు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.